## పురుషులు స్త్రీలపై అధికారము గలవారని బైబిలు చెప్పుటలేదా?

**లేదు, అలా చెప్పుటలేదు.** అధికారము అనే పదానికి నూతననిబంధనలో వ్రాయబడిన ప్రత్యేక పదము ఎక్సోసియా. 'తీర్మానపు అధికారము, సామర్థ్యపు శక్తి, ప్రభావశక్తి, పాలనాధికారము, ప్రభుత్వము" వంటి అర్థాలున్నాయి. కొంచెము కలవరముగా అనిపించే ఒక వాక్యభాగమును చూద్దాం (1కొరింథీ. 11:10)

| Key Term |
|---|
| **ἐξουσία** |
| ***exousia*** **= authority** |

**"ఇందువలన దేవదూతలనుబట్టి అధికార సూచన స్త్రీకి తలమీద వుండవలెను"**

**ఇది దేవదూతలను గూర్చిన చెప్పబడిన వాక్యభాగముగా లేదు!!**

ఇక్కడ దేవదూతలకు 'దేవదూత' లేక 'వేగుచూచువారు' అని అర్థమా (యాకోబు 2:25) చూడండి. పౌలు ఇక్కడ దేవదూతలను గూర్చి మాట్లాడుతున్నట్లయితే ఎవరికి అర్థమయి వుండేదికాదు. సంఘములో తప్పులు పట్టుటకు విరుద్ధముగా ప్రవేశించుచున్న వేగులవార్ని గూర్చి పౌలు ఇక్కడ మాట్లాడుతున్నాడు. క్రమరహితమైన ప్రవర్తన చెడ్డ సమాచారానికి కారణమౌతుంది.

**ఈ వాక్యభాగం టోపీలను గూర్చి కాదు!**

అనేక సంప్రాదాయలలో స్త్రీలు టోపీలు, శాలువాలు, చున్నీలు వంటివి తలకు కప్పుకుంటారు. కొరిందీలో తలపై ముసుకు వేసికొనుట అనేది ఒక సాంప్రదాయ సిద్ధాంతము. 'సూచనగా' అనే మాటలు గ్రీకులో చెప్పబడలేదు. అయితే స్త్రీ తన సొంత తలపై అధికారము (ఎక్సోసియా ఎపి) కలిగి వుండవలెను అని గ్రీకు వాక్యభాగము సెలవిచ్చుచున్నది. ఒక క్రైస్తవ స్త్రీ తన తలకు ముసుకు వేసికొనుట ద్వారా తనలో వున్న నమ్రతను కనపరుస్తు సంఘానికి గౌరవపదమైన సూచికగా వుంటున్నది.

**ఎక్సోసియా ఎపి**

ఎక్సోసియా నూతననిబంధనలో 103 సార్లు వుపయోగించబడిది. ఇది 14 సార్లు సముచ్ఛయమైన ఎపి (పైన/మీదుగా)లో వాడబడింది ★ ఈ ఎక్సోసియా అనే పదాన్ని సువార్తభాగాలన్నిటిలో యేసును గూర్చిన విషయాలలో వాడారు. యేసు తన అధికారమును ప్రకృతిపై, వ్యాధులపై, అపవిత్రాత్మలపై

నుపయోగించాడు. ఆ రీతిగానే కొరింథీలో వున్న స్త్రీలు తమ తల విషయమై అధికారముగలవారుగా వున్నారు.  సంఘమందు స్త్రీలు ప్రార్థించే సమయంలో ప్రవచించే సమయంలో సాంప్రదాయపరంగా ప్రభువును ఏ విధంగా గౌరవించాలో అనేది వారు నిశ్చయించుకోవాలి (1కొరింథీ. 11:5).

## ఎక్సోసియా = అధికారము

**అధికారము వుండకూడనిది ఎవరికి?**
ఈ ఎక్సోసియా అనే పదము ఇంకొకమారే నూతననిబంధనలో స్త్రీ పురుషుల వివాహ సంబంధమైన విషయములో 1కొరింథీ. 7వ అధ్యాయమందు వాడబడింది. పౌలు ఇక్కడ అద్భుతమైన విషయాన్ని తెలియచేస్తున్నాడు. భార్యాభర్తలిద్దరూ ఒకరి దేహంపై ఒకరు అధికారము కలిగివున్నారని తెలియచేస్తు న్నాడు!

"భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారము లేదు.
అలాగున భార్యకే గాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు"

భార్యభర్తలిద్దరూ ఒకరి దేహంపై ఒకరు అధికారము కలిగివున్నారని పౌలు చెప్తున్నాడు. చాలా ఆసక్తికర మైన విషయమేమిటంటే, ఈ 7వ అధ్యాయమంతా కూడా భార్యభర్తలకున్న పరస్పర ధర్మాలను గూర్చి,  అవినాభావ బాధ్యతలను గూర్చి తెలియచేస్తున్నది.

**ముగింపు**
యేసు పరలోకమందును భూమిమీదను సర్వాధికారమును (ఎక్సోసియా ఎపి) కలిగివున్నాడు. సమస్త జనులను శిష్యులనుగా చేయుటకు యేసు స్త్రీ పురుషులైన తన శిష్యులకు అధికారమును అనుగ్రహించాడు. యేసు అధికారమును పంచుకున్నాడు, మనము కూడా అలా చేయవలసినవారమై యున్నాము. లేఖనాలలో ఎక్కడ కూడా ఎక్సోసియా అనేది పురుషులు స్త్రీలపై అధికారముగలవారని చెప్పలేదు!

**★14 సార్లు వుపయోగించబడిన ఎక్సోసియా (ఏఏ వాటిపై అధికారము)**

(మత్తయి 9:6, 28:18, మార్కు 2:10, లూకా 5:24, 9:1, 10:19, అ.పో. 26:17, 1కొరింథీ.10:11, ప్రక.2:26, 6:8, 11:6, 13:7, 14:18, 16:19).

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?